**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.11-09-2019న బుధవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/22- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణలంక ఏరియాలో స్వర్గపురి సమీపమున గల ఎలక్ట్రికల్ క్రిమిటోరియం గల ప్రాంగణములో పార్థివ దేహములను దహనము చేయుటకు వినియోగించు కట్టెల విక్రయదారులకు నగరపాలక సంస్థ నుండి అతి తక్కువ ఫీజులు వసూలు చేసి అనుమతి మంజూరు చేయవలసినదిగా శ్రీ చందన సురేష్, 24వ డివిజన్ కార్పోరేటర్ గారు ది.28-01-2019 నాటి లేఖ ద్వారా కోరినారు. తమ లేఖతో పాటు అక్కడ కట్టెలు విక్రయించు విక్రయదారుల పేర్లు వారికి సంబంధిత పత్రములను తమ లేఖతో జతపరచినారు.

ఇందుపై, శ్రీ చందన సురేష్, 24వ డివిజన్ కార్పోరేటర్ గారు కోరిన ప్రకారము స్వర్గపురి సమీప ప్రాంతము నందు కట్టెల విక్రయ దుకాణము గతములో నిర్వహించెడి వారని, వారిని కృష్ణా పుష్కరముల సందర్భముగా సదరు దుకాణములు తొలగించి స్వర్గపురి సమీపమున కట్టెలు విక్రయించుటకు అనుమతి మంజూరు చేసినట్లునూ, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచుటకు స్వర్గపురి ప్రాంగణము నందు 200 చదరపు గజముల స్థలమును మంజూరు చేయుచూ, సదరు స్థలములో 9 మంది కట్టెల విక్రయదారులకు 200 చదరపు గజముల స్థలమును కట్టెలు విక్రయించుటకు ఒక యూనిట్ గా ఏర్పడి తమ సొంత ఖర్చుతో తాత్కాలిక షెడ్ ను అధికారుల సూచనల మేరకు నిర్మించుకొని అందుకు నెలకు రూ.3,000లను నెలసరి అద్దెగా చెల్లించు పద్ధతిన మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయింపు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది. సదరు ప్రతిపాదనపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.5, ది.31-05-2019లో "ఒక నెలకు రూ.9,000/-లు అద్దె చెల్లించు పద్ధతిన మూడు సంవత్సరములకు లీజు" కేటాయించుచూ తీర్మానించియున్నారు. సదరు తీర్మానమును అనుసరించి 9 మంది సభ్యులు ఒకే యూనిట్ గా ఏర్పడి సదరు 200 చ.గ. స్థలమునకు నెలకు అద్దె రూ.9,000/-ల చొప్పున మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గా నగరపాలక సంస్థకు చెల్లించవలసినదిగా తెలియజేయుచూ ది.02-06-2019 గల నోటీసు జారీ చేయటమైనది.

సదరు 9 మంది సభ్యులు ది.01-07-2019న గల దరఖాస్తులో తాము అందరము కలసి ఒకే యూనిట్ గా ఏర్పడి సదరు 200 చదరపు గజముల స్థలమును వినియోగించుకొని సమిష్టిగా దహన సంస్కరణలకు కట్టెలు విక్రయించి సదరు మొత్తము స్థలమునకు నెలసరి అద్దె రూ.3,000/-లు మాత్రమే చెల్లించగలమని తమ దరఖాస్తు తేది.01-07-2019లో కోరినారు. ఇందుపై 200 చ.గ. స్థలమును 9 మంది సభ్యులకు సమిష్టిగా కేటాయించి, సదరు సభ్యులు సమిష్టిగా సదరు స్థలమునకు నెలకు అద్దె రూ.3,000/-లు చెల్లించు పద్ధతిన సమిష్టిగా 9 మందికి కలిపి ఒకే లీజుగా మంజూరు చేయు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-107120/2019 – E.No.762540)

2/23- Lr.Roc.No.3292/2015/J3, dt.21.11.2016. ప్రకారము DMA వారు Foundation Programme లో భాగంగా Advanced Foundation Course ను C.V.R.MCH School నందు Dec.2016 నుండి నిర్వహించబడుచున్నది.

సదరు స్కూల్ నందు హాజరు అగు విద్యార్థులకు వివిధ ప్రాంతములలో నివసిస్తున్న వారిని వారి ఇంటి వద్ద నుండి స్కూల్ కు తీసుకొని వచ్చుటకు 28 ఆటోలను Hiring ప్రాతిపదికన ఆటో ఒక్క ఇంటికి నెలకు 9000 రూపాయలకు తీసుకొనడమైనది. 28 ఆటోలకు సంవత్సరమునకు రూ.30,24,000/-లు చెల్లించవలసి యున్నది. సదరు మొత్తము జనరల్ ఫండ్స్ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుతూ ఉంచబడిన ప్రతిపాదనలో ఆమోదం కోరుతూ స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.

2019–20 సం" బడ్జెట్ ప్రతిపాదనల యందు 230-80-21 హెడ్ నందు సదరు ఖర్చు నిమిత్తం రూ.18,00,000/-లు బడ్జెట్ కేటాయింపు చేయగా సదరు మొత్తము 2018-19 సం"ము నందలి బకాయి బిల్లుల చెల్లింపు చేయుటకు ఖర్చు చేయగా ది.31-07-2019 నాటికి రూ.1,97,387/-లు మాత్రమే నిల్వ కలదు. 2019-20 సం"ము నకు సదరు మొత్తము సరిపోయినందున సదరు ఖర్చు నిమిత్తము రూ.25,00,000/-లు 2019-20 సం"మునకు అదనపు బడ్జెట్ కేటాయించవలసినదిగా కోరుతూ అమోదమునకు సమర్పించడమైనది.

కావున, పై తెలుపబడిన ప్రతిపాదనలు మరియు షుమారుగా వేసిన అంచనా విలువలు ఆమోదము కొరకై స్థాయీ సంఘం వారి ముందు ఉంచుటకు తయారు చేసిన ముసాయిదా ప్రతిపాదన ఆమోదము నిమిత్తం సమర్పించడమైనది.

(Rc.K2- 115988/17)

3/24- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్ – I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు, పార్కులు మరియు ఇతర గ్రీనరీల నిర్వహణ కొరకు మూడు సర్కిళ్లకు ఇద్దరు హార్టికల్చర్ ఆఫీసర్లు మాత్రమే ఉన్నందున మరో హార్టికల్చర్ ఆఫీసర్ అవసరమై ఉన్నది. ప్రస్తుతము ఇద్దరికి నెలకు రూ.20,000/-లు చెల్లించు పద్ధతిపై APGBC వారి Empanel లిస్టు నుండి తీసుకొనుట జరిగినది.

కావున, మరియొక హార్టికల్చర్ ఆఫీసర్ కూడా APGBC వారి Empanel లిస్టు నుండి తీసుకొనుటకు గాను మరియు ఒక సంవత్సరము కాలమునకు నెలకు రూ.20,000/-లు చొప్పున సంవత్సరానికి రూ.2,40,000/-లు బడ్జెట్ అమోదించవలసినదిగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.No.-H2-116163/16)

4/25- A.P.S.R.MC HIGH School నందు SSC విద్యార్ధులకు ఉత్తమ ఉతీర్ణత కొరకు రెసిడెన్షియల్ క్యాంపును నిర్వహించడమైనది. అందులో 112 మంది విద్యార్థులు పాల్గొనినారు.

సదరు క్యాంపు నిర్వహణ నిమిత్తము రూ.12,93,398/-లు ఖర్చునకు అనుమతి తీసుకొని అందులో రూ.6,40,000/- లు అడ్వాన్స్ గా శ్రీ.జె.శ్రీనివాసరావు, యస్.జి.టి. గారి పేరున డ్రా చేయడమైనది.

ది.11.02.2019 నుండి ది.30.03.2019 వరకు క్యాంపు నిర్వహించడమైనది. క్యాంపు పూర్తి అగు నాటికి మొత్తము:12,82,196/- రూపాయలు అయినవి. మిగిలిన బ్యాలెన్సు రూ.6,42,196/-లు శ్రీ.జె.శ్రీనివాసరావు, యస్.జి.టి గారికి చెల్లించవలసి ఉన్నది.

2019, 2020 బడ్జెట్ నందు నిధులు లేనందున RBF గా బడ్జెట్ శాంక్షన్ చేయుటకు అనుమతి కోరుచూ వ్రాసిన తీర్మానము స్థాయీ సంఘం వారి ముందు అనుమతికి సమర్పించడమైనది.

(Rc.K2- 115988/19)

5/26- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్ – I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు మరియు ఇతర గ్రీనరీలకు వాటరింగ్ చేయుటకు గాను 4 వాటర్ స్ప్రే ట్యాంకులు (4000 లీటర్లు కెపాసిటి) అవసరము. టెండర్ ద్వారా వాటర్ ట్యాంకర్లను సప్లయ్ చేయు కాంట్రాక్టు శ్రీ Ch.రాంబాబు గారికి ఒక సంవత్సరమునకు టెండరు కేటాయించబడింది. ప్రస్తుత టెండరు కాలము ది.25-12-2018 తో ముగిసినది. తదుపరి టెండర్ ప్రక్రియ ఆలస్యము అయినందున గతములో కేటాయించిన రేట్ల ప్రకారము రూ.8,54,784/-లకు మరియొక 3 నెలల 6 రోజులు అనగా ది.26-12-2018 నుండి ది.31-03-2019 వరకు గల కాలమునకు 4 వాటర్ స్ప్రే ట్యాంకర్లు 4000 లీటర్లు కెపాసిటి సప్లయ్ చేయుటకు గాను కాంట్రాక్టర్ అయిన CH.రాంబాబుకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగించడమైనదని నగర పరిధిలో నూతనముగా సెంట్రల్ డివైడర్లు, కెనాల్ ఫ్రంట్ పార్కులు, గ్రీన్ బెల్ట్ లు మరియు మొదలుగునవి అభివృద్ధి చేయుట జరిగినది.

కావున, నగర పరిధిలో గ్రీనరీ సంరక్షించుటకు గాను 4 వాటర్ స్ప్రే ట్యాంకర్లతో రోజునకు ఒక్కొక్క ట్యాంకర్ ద్వారా 7 ట్రిప్పులు నీటి సరఫరా చేయుటకు 3 నెలల 6 రోజుల కాలమునకు అనగా ది.26-12-2018 నుండి ది.31-03-2019 వరకు రూ.8,54,784/-లు శాంక్షను చేయుటకు మరియు వాటర్ టాంకర్ సప్లై కాంట్రాక్టర్ అయిన CH. రాంబాబు గారికి రూ.8,54,784/- లు చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.H1-123518/17)

6/27- ప్రభుత్వము వారి ఆదేశానుసారము నగరంలోని శానిటరీ డివిజన్ల యందు తడి మరియు పొడి చెత్తను గృహముల నుండి వాణిజ్య సముదాయముల నుండి సేకరించడం జరుగు చున్నది. సదరు చెత్తను ఒక డబ్బాలో తడి మరియు మరి యొక డబ్బాతో పొడి చెత్తను వేసి ట్రాలీల ద్వారా తరలించటం జరుగుచున్నది. సదరు గృహముల నుండి వాణిజ్య సముదాయముల నుండి చెత్తను స్వీకరించుటకు వచ్చు వర్కరు వచ్చినాడని తెలియజేయుటకు గాను సదరు ట్రాలీలకు బజరు హారన్ లు ఏర్పాటు చేయవలసి యున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 59 శానిటరీ డివిజన్ల యందు మొత్తం 1204 ట్రాలీలు కలవు. సదరు ట్రాలీలకు హారన్ బజరు ఏర్పాటు చేయుటకు గాను ఒక్కొక్క దానికి రూ.**2,064-51** పై అన్ని పన్నులతో కలుపుకొని మొత్తం రూ.**24,85,670-04** పైసలకు అంచనా వేయడమైనది. సదరు మొత్తమును మంజూరు చేయవలసినదిగాను మరియు ఈ ప్రొక్యూర్ మెంటు ద్వారా టెండర్లు పిలుచుటకు గాని స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్1-128892/19)

7/28- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు పనిచేయు శ్రీ. ఏ.నూకరాజు బయాలజిస్ట్ నకు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ కర్నూలుకు ప్రొమోషన్ పై వెళ్ళుటకు గాను ఈ ఆఫీసు నందు ది.23-02-2019 న రిలీవు చేయటమైనది. ఆర్.సి.సి1-113042/2013 E.No.14782, ది.25-07-2019 ద్వారా, బయాలజిస్ట్ పోస్ట్ ను భర్తీ చేయవల్సినదిగా కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను వారికి లేఖ వ్రాయడమైనది.

ఆర్.సి.ఎఫ్ 1-121659/2019 ది.02-08-2019 ద్వారా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారికి బయాలజిస్ట్ పోస్టును భర్తీ చేయవల్సినదిగా లేఖ వ్రాయడమైనది.

కానీ బయాలజిస్ట్ పోస్టును ప్రభుత్వము ఇంకను భర్తీ చేయని కారణముగా, ఔట్ సోర్సింగ్ పద్ధతిపై ఒక్క రిటైర్డ్ బయాలజిస్ట్ లేక ఎం.ఎస్.సి, ఎంటమాలజి విద్యార్హత కల్గి, మినిమమ్ 3 సంవత్సరములు ఏదైనా ఒక ప్రముఖ పెస్ట్ కంట్రోల్ సంస్థ (చెదల నివారణ సంస్థ) తో పని చేసిన అనుభవము మరియు ఆ సంస్థకు గత 3 సంవత్సరముల కాలములో ఆ సంస్థ మినిమమ్ ఒక కోటి టర్నోవర్ చేసి వుండవలెను. సదరు అర్హతలు కల్గిన వ్యక్తికి నెలకు రూ.20,000/-లు వేతనముగా చెల్లించుటకు మరియు 6 నెలల కాలమునకు కోరగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.19, తేది.08-08-2019 ద్వారా ఆమోదించినారు.

పైన పేర్కొన్న అర్హతలు కల్గిన వ్యక్తికి, నెలకు వేతనము రూ.20,000/-లకు బదులుగా నెలకు రూ.30,000/-లు చెల్లింపుపై 6 నెలల కాలమునకు గాను రూ.1,80,000/-లు బడ్జెట్ ను ఆమోదించవలసినదిగా కోరుతూ, స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F1-121659/2019)

8/29- విజయవాడ సెంట్రల్ MLA గౌII శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు పర్యటించి వివిధ డివిజన్ల నందలి రోడ్లు వర్షపు నీటితో బురదమయంగా ఉండుటవలన పాదచారులు మరియు వాహనదారులు సదరు రోడ్డు నందు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున ఈ విషయమును సదరు రోడ్లను పరిశీలించి సత్వరమే సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, మరియు ఇతర అభివృద్ధి పనులు చేయుటకు గాను కమీషనరు గారికి ది 21.08.2019 న తమ లెటరు ద్వారా తెలియపరిచినారు. ఈ విషయము పై కమీషనరు గారి అనుమతి తో ఈ క్రింది పనులకు అంచనాలు తయారు చేయడమైనది. ఈ క్రింది తెలిపిన వివిధ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు ఉంచడ మైనది.

కావున, సదరు తెలిపిన పనులకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధులు లేదా గవర్నమెంట్ వారు విడుదల చేయబోవు Rs.50.00 Cr., వి.యం.సి. డెవలప్మెంట్ గ్రాంట్ (Head of Account:2217-05-191-11-07-310-319) నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| | **CC Roads** | |
| 1. | Providing CC Pavement to (Ramanadham Street (Ideal Public School) from A.S.Rama Rao Cross road at Kasturibaipet and Widening and providing CC Road to Dasari vari street balance bit from Narasimha Naidu Street to Kaleswararao Road in 19th Division. | 23.19 |
| 2. | Providing CC Road to Yasin Street and Veeramachaneni Ranga Rao Road in 20th Divisionin. | 29.48 |
| 3. | Raising the existing low laying Roads to Sri Moturi Hanumantharao community hall area and block no.12 in Santhi nagar and providing CC Road by the side of Sai baba temple road near ELSR in Andhra Praba colony in 55th division. | 39.07 |
| 4. | Providing CC pavement to 4th cross road and 5th cross road end bit of Prasanthi Nagar and Raising the existing culverts and CC approaches to Old and New Rajiv Nagar in 58th Division. | 23.10 |
| | **BT Roads** | |
| 1. | Providing BT With Hot Mix to Andhra Ratna Road from Mallikarjuna Street (Sub Jail) to Durga Kalamandiram and Providing BT Road to Krishna Devaraya Statue to Sarada College in 42nd Division. | 23.54 |
| 2. | Providing BT Road with Hot mix process to Water Rank Road from Vambay colony to Disney land road in 56th division and Providing UGD network and BT Road to Harsha socity balance roads in 57th division. | 47.42 |

పైన తెలిపిన పనుల  అంచనాలను ఆమోదము కోరుచూ ఈ ప్రోక్యుర్మెంట్ పద్ధతిన పై పనులను టెండర్లు పిలుచుటకు  వ్రాసిన ప్రియంబులను స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.

(Rc.No.E11-129874/2019).

9/30- రాష్ట్ర ప్రభుత్వము వారు G.O.Ms.No.287, dt.30-8-18 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థలను మినహాయించి మిగిలిన అన్ని మునిసిపాలిటీలు మరియు నగరపాలక సంస్థలలో మెప్మా విభాగము పరిధిలో ది. 31-03-2018 నాటికి పని చేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందికి హ్యూమన్ రిసోర్స్ పాలసీ (HR Policy) అమలు చేయవలసినదిగా ఇచ్చిన ఉత్తర్వులను జి.ఓ.యం.యస్. నెం. 104, dt. 7-3-2019 ద్వారా విజయవాడ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థల నందు పనిచేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా ది. 1-4-2018 నుండి వర్తింప చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయుచూ  విజయవాడ నగరపాలక సంస్థ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థల యందు  పని చేయుచున్న వారికి సంబంధిత నగరపాలక సంస్థల నుండి వేతనములు చెల్లించవలసినదిగా ఆదేశించి యున్నారు.  జి.ఓ.యం.యస్.నెం. 287, dt.30-8-2018 మరియు జి.ఓ.యం.యస్ నెం. 104, dt. 7-3-2019 ఇందుతో పరిశీలనార్థం జత చేయడమైనది.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ, యు.సి.డి. విభాగము నందు పనిచేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లలో ఒకరిని విధుల నుండి నిలుపుదల చేయగా మిగిలిన 20 మంది ది. 31-3-2018 నాటికి పనిచేయుచున్నారు.  కౌన్సిల్ తీర్మానము నెంబర్ 83, ది.26.6.2019 నందు హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చేయుటకు తీర్మానము చేసినారు. విధుల నుండి నిలుపుదల చేసిన కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీమతి బి.నాగ రమ్యను కమీషనర్ గారి ది.21.6.2019 నాటి ఉత్తర్వుల ప్రకారము విధులలోనికి అనుమతి మంజూరు చేసినారు.  HR policy అమలులో భాగముగా ఈ క్రింది ప్రయోజనములు విజయవాడ నగరపాలక సంస్థ  కల్పించవలసి యున్నది.

1. ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ. 15,000/- పై ఫిట్ మెంటు క్రింద 30% (4500/-)  పెంచుట
2. పెరిగిన వేతనము అనగా రూ. 19,500/- ( 15,000/- + 4500/-) నందు సగము అనగా రూ. 9750/- ను బేసిక్ గా నిర్ణయించుచూ అందులో 20% స్పెషల్  రెంట్ అలవెన్స్ (SRA)  గా చెల్లించుట
3. GPF  క్రింద ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ. 15000/-  పై12% చెల్లించుట
4. సంతృప్తికరమైన పని విధానము పద్ధతి పై కాలపరిమితి 5 సంవత్సరములు రెన్యువల్ చేయుట.

పై తెలిపిన ఆర్థిక ప్రయోజనములు కల్పించుచూ ఈ దిగువ విధముగా కమ్యూనిటీ ఆర్గనైజర్లకు నెలకు గౌరవ వేతనము చెల్లించవలసి యున్నది.

| S.No. | Name of the CO | Present Remune-ration | Fitment 30% | Basic Fixed 50% on (3+4) | SRA 20% ON BASIC Rs. 9750/- | EPF 12% ON Rs. 15000/- | Total |
|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** |
| 1 | Smt B.Naga Ramya | 15000 | 4500 | 9750 | 1950 | 1800 | 23250 |

కావున, విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగము నందు పనిచేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లకు శ్రీమతి బి.నాగ రమ్యకు ది. 21-6-2019 నుండి HR Policy అమలు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి నిర్ణయం కొరకు వ్రాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(Rc.U3-124594/2017)

10/31- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీ మేడ్ ఫాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్థిక స్థితి గతులను అభివృద్ధి పరచుటకు విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానంద రెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి స్టేడియం కాంప్లెక్స్ నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్న శిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ మరియు స్టేడియం కాంప్లెక్స్ నందు మరొక ఇన్స్ట్రక్టర్ పనిచేయుచున్నారు. వీరి సేవలు ప్రతి 11 నెలలకు రూ.10,000/-లు మరియు రూ.7000/-లు గౌరవ వేతనముతో కొనసాగుచున్నారు. అయితే స్టేడియం కాంప్లెక్స్ ఇన్స్ట్రక్టర్ సక్రమముగా పనిచేయనందున వారి సేవలను అక్టోబర్ 2017 నుండి నిలుపుదల చేయబడినది. పై తెలిపిన 2 ఇన్స్ట్రక్టర్ లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు 419, ది.4-10-2018 వారి అనుమతితో ప్రతి 11 నెలలకు ఒకసారి వారి కాల పరిమితి ది.31-8-2018 నుండి ది.30-7-2019 వరకు పొడిగించడమైనది. స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు 287, ది.11.9.2018 నందు శ్రీ కోలా సత్యనారాయణ గారి వేతనము రూ.10000/-లు నుండి రూ.13000/-లకు పెంపుదల చేసినారు.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు 419, ది.4-10-2018 ప్రకారము వారి కాల పరిమితి ది.31-8-2018 నుండి ది.30-7-2019తో ముగిసినది.

కావున, శ్రీ కోలా సత్యనారాయణ గారి సేవలు ఒక రోజు అనగా ది.31.7.2019, నిలుపుదల చేసి మరియొక 11 నెలలు కాలము పాటు అనగా ది.1.8.2019 నుండి ది.30.6.2020 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనముతో కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.13000/-లు చెల్లించుచూ వారి కాల పరిమితి పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.U3-16388/2004)

11/32- ఆడిట్ వారి అభ్యంతరముల మేరకు

1. ఉపాధ్యాయ దినోత్సవము 2017 సందర్భముగా తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు ఉపాధ్యాయ దినోత్సవమును జరుపుచూ 100% ఉత్తీర్ణత సాధించిన 213 ఉపాధ్యాయులకు రూ.2,500/-లు మరియు 100% సాధించిన నలుగురు హెడ్ మాస్టర్స్ కు రూ.10,000/-లు మరియు ప్రోగ్రామ్ ను నిర్వహించుటకు అగు ఖర్చు అంచనా వేయగా 6,12,500/- రూపాయిలను కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారం Rc.K2-145850/09 Page No.36, Dt.31.08.17 ద్వారా అడ్వాన్సుగా డ్రా చేయడమైనది. తదుపరి కార్యక్రమము నిర్వహణ అనంతరము రూ.6,50,389/-లకు అడ్వాన్సు అడ్జస్ట్మెంట్ కు బిల్స్ సబ్మిట్ చేసియున్నారు.

2. ఉపాధ్యాయ దినోత్సవము 2018 సందర్భముగా తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు ఉపాధ్యాయ దినోత్సవమును జరుపుచూ 100% ఉత్తీర్ణత సాధించిన 205 మంది ఉపాధ్యాయులకు రూ.2,500/-లు మరియు 100% సాధించిన 10 హెడ్ మాస్టర్స్ కు రూ.10,000/-లు మరియు ప్రోగ్రామ్ ను నిర్వహించుటకు అగు ఖర్చు అంచనా వేయగా ఉపాధ్యాయ దినోత్సవము 2018 సందర్భముగా 6,93,000/- రూపాయిలను కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారం Rc.K2-145850/09 Page No.45, Dt.28.08.18 ద్వారా అడ్వాన్స్ డ్రా చేయడమైనది. తదుపరి కార్యక్రమము నిర్వహణ అనంతరము రూ.7,25,389/- లకు బిల్స్ సబ్మిట్ చేసియున్నారు.

కావున 1,2 అంశములపై వ్రాసిన ప్రతిపాదనను స్థాయీ సంఘం వారి ఆమోదమునకు సమర్పించడమైనది.

(Rc.K2-145850/09)

12/33- ప్రతి సంవత్సరము ఉపాధ్యాయ దినోత్సవము విజయవాడ నగరపాలక సంస్థ నందు ఘనంగా చేయుచూ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు రూ.2,500/-లు మరియు 100% సాధించిన హెడ్ మాస్టర్స్ కు రూ.10,000/-లు క్యాష్ అవార్డ్స్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. కావున, ఈ సంవత్సరము కూడా Sept 5 2019 నాడు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో తుమ్మలపల్లి వారి కళాక్షేత్రము నందు ఘనంగా నిర్వహించాలనుకుంటున్నారు.

ఇందు కార్యక్రమములో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 225 మంది ఉపాధ్యాయులకు రూ.2,500/-లు మరియు 100% సాధించిన నలుగురు హెడ్ మాస్టర్స్ కు రూ.10,000/-లు ప్రోత్సాహికముగా ఇచ్చుటకు మరియు ప్రోగ్రామ్ ను నిర్వహించుటకు అగు ఖర్చు మొత్తము 7,50,900/- రూపాయలను అంచనా వ్యయముగా తయారు చెయ్యడమైనది.

కావున పై అంశమును స్థాయీ సంఘం వారి ఆమోదమునకు సమర్పించడమైనది.

(Rc.K2-145850/09)

13/34- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ మరియు 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 యం.యల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదల మరియు సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (సింగ్ నగర్ మరియు రామలింగేశ్వర నగర్) మరియు స్విమ్మింగ్ పూల్స్ (గాంధీ నగర్, కె.యల్. రావు నగర్ మరియు గురునానక్ కాలని) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతి నిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సరకాల నిర్వహణకు సుమారు 292 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమైయున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు క్లోరిన్ సిలిండర్ల నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,98,000/-లు అవసరమైయున్నది.

కావున, నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 292 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు క్లోరిన్ సిలిండర్ల నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,98,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2019-20 జనరల్ బడ్జెట్ నందు చేపట్టుటకు స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6-129126/2019)

14/35- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 14వ డివిజన్ నందు కృష్ణానది వరద రక్షణ గోడ నిర్మించియున్నది. కానీ ఇటీవల కృష్ణానది వరదలు ది.14-08-2019 నుండి ది.20-08-2019 వరకు సంభవించాయి, షుమారు 8.50 లక్షల క్యూసెక్కుల వరద నీటిని ప్రకాశం బ్యారేజి నుండి దిగువకు విడుదల చేశారు మరియు వరద రక్షణ నిలుపుదల గోడ వెంట ఉన్న కాలనీలు నీటిలో మునిగిపోయినవి, వెనుక నుండి వరద నీరు లోనికి ప్రవహిస్తుంది.

ఇందు నిమిత్తము వరద రక్షణ నిలుపుదల గోడలను నిర్మించి ,సమయంలో నీటిపారుదల శాఖ ఉంచిన వెంటిలేటెడ్ వెంట్స్ వద్ద స్లుయీస్ షట్టర్ ఏర్పాటు చేయడము అవసరము ఉన్నదని ఎగ్జిక్యూటివ్ అధికారి పరిశీలించి తూము షట్టర్లను వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా అధికారులను అదేశించియున్నారు. కావున, సదరు ఆదేశములను

అనుసరించి ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులకెదురుగా చూపబడిన అంచనా విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారుచేసి స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

| S.NO | Name of the work | Est Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing RCC Chambers and Sluice gates Arrangements in Koti nagar colony, Sai Ram Cut pieces Road, Rudra Bhoomi and STP's at R.L.Nagar in $14^{th}$ Division. | 49.59 |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన మంజూరు కొరకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. సదరుఖర్చు ప్రభుత్వము వారు మంజూరు చేయు గ్రాంట్స్ నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE3/130258/2019)

15/36- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ తూర్పు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు. మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేయుట మరియు సైడ్ డ్రైన్లను నిర్మించవలసినదిగా కోరియున్నారు. మరియు కొండ ప్రాంతము నందు మెట్లు, రైలింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, పై తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించుటకు, డ్రైన్లు నిర్మించుటకు, మెట్లు, రైలింగ్ ఏర్పాటు చేయుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing B.T. Road with Hot Mix Process to APIIC Colony Main Road from Gurunanak Road to Existing B.T. Road in 2nd Division. (Rc.EE3-129908/2019) | 34,70,000.00 |
| 2 | Construction of Steps, Landings to Bose Gari House Down road Hill Area in 3rd Division. (Rc.EE3-129910/2019) | 33,77,000.00 |
| 3 | Providing Steps, Landings, Drains and Hand Railing to Ambedkar Street at Machavaram hill area and CC Pavement to Ambedkar Statue Down Area and Cross Road at D.No.32-34/5-38 in Bethlaham Nagar Area in 4th Division. (Rc.EE3-129913/2019) | 23,68,000.00 |
| 4 | Providing C.C. Road and Drains to Avanigaddavari Street in 12th Division. (Rc.EE3-129925/2019) | 24,45,000.00 |
| 5 | Providing C.C Road to Balaji Nagar Karkatta Down Road from 1st Cross Road to 8th Cross Road & Door No.61-22/1-13A to VMC Compound wall in Ramalingeswara Nagar, 14th Division. (Rc.EE3-129927/2019) | 32,30,000.00 |

పైన తెలిపిన అంచనాలు ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3-129908/2019)

16/37- శ్రీ ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణమండపమును శ్రీ యర్రంశెట్టి దుర్గారావు ది.31-01-2018వ తేదీన రూ.12,12,012/-లకు టెండరు-కం-బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తమునకు పాడుకొనియున్నారు. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.479, ది.08-03-2018వ తేదీన శ్రీ యర్రంశెట్టి దుర్గారావు గారి టెండరును స్థాయీ సంఘము వారు ఆమోదించినారు.

శ్రీ యర్రంశెట్టి దుర్గారావు రూ.6,06,006/-లను మొత్తము లీజు అద్దెలో 50% చొప్పున చెల్లించినారు.

శ్రీ యర్రంశెట్టి దుర్గారావు ది.22-03-2018వ తేదీన ఆఫీసు వారికి తన అర్జీని సమర్పించుతూ సదరు కళ్యాణమండపము నందు మరుగుదొడ్లు మరియు బాత్ రూమ్స్ పూర్తిగా పాడైపోయినవని మరియు కళ్యాణమండపము తలుపులు పూర్తిగా పాడైపోయి ఉపయోగించుకొనుటకు అనువుగా లేవని మరియు పెళ్లి కుమారుడు/పెళ్లి కుమార్తె విడిది గదులను కూడా మార్చవలెనని (లేదా) పూర్తిగా రిపేర్లు చేయించవలెనని, వాటర్ పైప్ లైన్లు తనిఖీ చేసి రిపేర్లు చేయించవలెనని, కిటికీలు మరియు షట్టర్స్ పూర్తిగా పాడైపోయినందున వాటి స్థానములో క్రొత్త వాటిని ఏర్పాటు చేయవలెనని మరియు ఎలక్ట్రిక్ ఫిట్టింగులు మరియు వైరింగ్ లు పోడైపోయినందున వాటి స్థానములో క్రొత్త వాటిని ఏర్పాటు చేయవలెనని మరియు

సదరు కళ్యాణమండపము మొదటి అంతస్తును తనకు సమాచారము లేకుండా నిర్మాణమును మొదలు పెట్టి నిర్మాణ సామగ్రిని కళ్యాణమండపము ద్వారమునకు అడ్డుగా వేయుట వలన మరియు కళ్యాణమండపము నందు గల వాటర్ ట్యాంకును మొదటి అంతస్తు నిర్మాణమునకు తొలగించినారని, దానివలన నీటి సదుపాయము లేదని, పైన తెలిపిన కారణముల వలన కళ్యాణమండపము తనకు ఫంక్షన్లు చేసుకొనుటకు అనుకూలముగా లేదని, వాటిని త్వరగా రిపేర్లు చేయించి తనకు అప్పగించవలసినదిగా కోరినారు. మరియు శ్రీ యర్రంశెట్టి దుర్గారావు కళ్యాణమండపమును ఈ కారణముల వలన స్వాధీనము చేసుకొనలేదు మరియు అతడు పాడిన మొత్తములో మిగిలిన 50% కూడా చెల్లించలేదు. అందువలన అతనికి కళ్యాణమండపమును స్వాధీనపరచలేదు.

ఈ విషయమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-I గారికి పైన తెలిపినటువంటి విషయములపై చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ యు.ఓ నోట్లను ది.06-07-2018, 24-09-2018, 04-01-2019వ తేదీలలో పంపడమైనది.

టెండరుదారుడు శ్రీ యర్రంశెట్టి దుర్గారావు శ్రీ ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణమండపము నందు తన అర్జీ ద్వారా తెలిపిన రిపేర్లను విజయవాడ నగరపాలక సంస్థ వారు పూర్తి చేయనందున మరియు మొదటి అంతస్తు నిర్మాణము వలన కళ్యాణమండపము ముందున్నటువంటి నిర్మాణ సామాగ్రిని తొలగించనందున సదరు కళ్యాణమండపము నందు ఫంక్షన్లు జరుపుకొనుటకు అనువుగా లేదని, కావున తాను చెల్లించిన మొత్తమును తిరిగి తనకు చెల్లించవలసినదిగా కోరుతూ ది.12-06-2018, 26-02-2019, 11-07-2019వ తేదీలలో ఆఫీసు వారికి తన అర్జీలను మరలా సమర్పించినారు.

ఈ విషయమై రెవిన్యూ ఇనస్పెక్టరు-I (ఎస్టేట్స్) వారి రిమార్కులను కోరగా రెవిన్యూ ఇనస్పెక్టరు-I (ఎస్టేట్స్) వారు సదరు కళ్యాణమండపము నందు మొదటి అంతస్తు నిర్మాణము కొరకు పిల్లర్లు వేసి ఇంజనీరింగ్ సెక్షన్ వారు పనిని అసంపూర్తిగా నిలిపివేసియున్నారని మరియు కళ్యాణమండపము గ్రౌండ్ ఫ్లోర్ నందు విద్యుచ్ఛక్తి సదుపాయము కూడా నిలిపివేయబడినదని, కళ్యాణమండపము నేల అంతస్తులో నిర్మాణ పరికరములు పడివున్నవని అందువలన ఫంక్షన్లకు అనువుగా లేదని తమ నివేదికలో తెలియచేసినారు.

పైన తెలిపిన వివరముల ప్రకారము శ్రీ ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణమండపమునకు టెండరుదారుడు శ్రీ యర్రంశెట్టి దుర్గారావు చెల్లించిన లీజు అద్దె రూ.6,06,006/-ల నుండి GST అమౌంటు రూ.1,09,081/-లను, మరియు జారీ చేయబడిన టెండరు ప్రకటనకు మరియు వ్యయములు కలిపి రూ.1,10,000/-లు మినహాయించి మిగిలిన రూ.3,86,925/-లను శ్రీ యర్రంశెట్టి దుర్గారావునకు తిరిగి చెల్లించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-106102/2018)

17/38- 27వ డివిజనులోని SC హరిజనవాడ కమ్యూనిటీ హాలును శ్రీ జడ్డా రవికుమార్ ది.31-07-2018వ తేదీన రూ.2,45,000/-లకు టెండరు-కం-బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తమునకు పాడుకొనియున్నారు. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.371, ది.11-09-2018వ తేదీన శ్రీ జడ్డా రవికుమార్ గారి టెండరును స్థాయీ సంఘము వారు ఆమోదించినారు.

శ్రీ జడ్డా రవికుమార్ రూ.2,45,000/-లు లీజు అద్దె మరియు GST రూ.44,100/-లను కలిపి మొత్తము రూ.2,89,100/-లు చెల్లించినారు.

శ్రీ జడ్డా రవికుమార్ ది.24-10-2018వ తేదీన ఆఫీసు వారికి తన అర్జీని సమర్పించుతూ సదరు కమ్యూనిటీ హాలు నందు మరుగుదొడ్లు మరియు బాత్ రూమ్స్ ను నిర్మించలేదని మరియు సదరు కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తును తనకు సమాచారము లేకుండా నిర్మాణమును మొదలు పెట్టి నిర్మాణ సామగ్రిని కమ్యూనిటీ హాలు ద్వారమునకు అడ్డుగా వేయుట వలన తనకు ఫంక్షన్లు చేసుకొనుటకు అనుకూలముగా లేదని, త్వరగా లెట్రిన్స్, బాత్ రూమ్స్ ను నిర్మించవలెనని మరియు కమ్యూనిటీ హాలు ప్రవేశద్వారమునకు అడ్డుగా ఉన్న నిర్మాణ సామగ్రిని తొలగించవలసినదిగా కోరినారు. మరియు శ్రీ జడ్డా రవికుమార్ కమ్యూనిటీ హాలును ఈ కారణముల వలన స్వాధీనము చేసుకొనలేదు.

ఈ విషయమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-I గారికి పైన తెలిపినటువంటి విషయములపై వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ యు.ఓ నోటును ది.03-05-2019న పంపడమైనది.

లీజుదారుడు శ్రీ జడ్డా రవికుమార్ 27వ డివిజనులోని SC హరిజనవాడ కమ్యూనిటీ హాలు నందు తన అర్జీ ద్వారా తెలిపిన లెట్రిన్స్, బాత్ రూమ్స్ నిర్మాణము మరియు మొదటి అంతస్తు నిర్మాణము వలన కమ్యూనిటీ హాలు ముందున్నటువంటి నిర్మాణ సామగ్రిని తొలగించనందున సదరు కమ్యూనిటీ హాలు నందు ఫంక్షన్లు జరుపుకొనుటకు అనువుగా లేదని, కావున తాను చెల్లించిన మొత్తమును తిరిగి తనకు చెల్లించవలసినదిగా కోరుతూ ది.14-05-2019వ తేదీన ఆఫీసు వారికి మరియు ది.19-08-2019వ తేదీన స్పందన కార్యక్రమములో తన అర్జీని సమర్పించినారు.

ఈ విషయమై రెవిన్యూ ఇనస్పెక్టరు-I (ఎస్టేట్స్) గారు తమ రిపోర్టు నందు సదరు కమ్యూనిటీ హాలు నందు టాయిలెట్స్ మరియు బాత్ రూమ్స్ మరియు వాటర్ సదుపాయము లేనందున ఫంక్షన్లు చేసుకొనుటకు అనువుగా లేదని ది.24-08-2019వ తేదీన తమ రిపోర్టు ద్వారా తెలియచేసినారు.

ది.29-08-2019 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1, విజయవాడ నగరపాలక సంస్థ వారు 27వ డివిజనులోని SC హరిజనవాడ కమ్యూనిటీ హాలు ఎదురుగా వున్న నిర్మాణ సామాగ్రిని తొలగించుట జరిగినదని మరియు టాయిలెట్స్, బాత్ రూమ్స్ ను 15 రోజులలో నిర్మించెదము అని తమ యు.ఓ నోటు ద్వారా తెలియచేసినారు.

పైన తెలిపిన వివరముల ప్రకారము 27వ డివిజనులోని SC హరిజనవాడ కమ్యూనిటీ హాలునకు టెండరుదారుడైన జడ్డా రవికుమార్, అతను చెల్లించిన లీజు అద్దె మొత్తము రూ.2,89,100/-ల నుండి GST అమౌంటు రూ.44,100/-లను మరియు జారీ చేసిన టెండరు ప్రకటన మరియు వ్యయములు కలిపి రూ.20,000/-లు మినహాయించి మిగిలిన రూ.2,25,000/-లు జడ్డా రవికుమార్ గారికి తిరిగి చెల్లించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-150914/2015)

18/39- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 7 గురు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (డ్రాఫ్ట్స్ మన్ గ్రేడ్-3) పోస్టులు కలవు, ప్రస్తుతము 6 గురు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు (డ్రాఫ్ట్స్ మన్ గ్రేడ్-3)గా పనిచేయుచుండగా మిగిలిన 1 పోస్టు ఖాళీగా ఉన్నది. సదరు పోస్టు నందు నియమించుటకు ఫీడర్ కేటగిరి అయిన టెక్నికల్ అసిస్టెంట్ (ట్రేసర్) హోదా నుండి పదోన్నతి కల్పించవలసియున్నది, సదరు పోస్టుల భర్తీ చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ నందలి టెక్నికల్ అసిస్టెంట్ (ట్రేసర్) హోదాలో పనిచేయుచున్న సిబ్బంది వివరముల ప్రకారము తాత్కాలిక సీనియారిటి జాబితాను ప్రచురించి అభ్యంతరములు కోరగా, సీనియారిటీ జాబితాపై ఎటువంటి అభ్యంతరములు అందియుండనందున ఈ క్రింది తెలిపిన ముగ్గురు అభ్యర్థుల పేర్లతో కూడిన సీనియారిటీ లిస్టును ఖరారు పరచడమైనది.

| Sl. No. | Code No. | Name of the Employee | Desig-nation | Present place of working | Date of Birth | Date of Joining in service | Date of Joining in present cadre | Cate gory | Qualifications | | Punishments as per CCA Rules (ACB / Vigilance) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | Academic | Technical | |
| 1 | 4572 | యస్. రమేష్ | టెక్నికల్ అసిస్టెంట్ (ట్రేసర్) | వర్క్స్ డివిజన్ -I | 12-07-1968 | 10-01-1992 | 15-12-2009 | OC | SSC passed | ITI Draughtsman (Civil) | లేవు |
| 2 | 4573 | కె. శ్రీనివాస రావు. | టెక్నికల్ అసిస్టెంట్ (ట్రేసర్) | వర్క్స్ డివిజన్ -II | 10-05-1967 | 10-01-1992 | 15-12-2009 | OC | SSC passed | ITI Draughtsman (Civil) | లేవు |
| 3 | 5324 | యన్. ఎస్. రామ కృష్ణా రావు. | టెక్నికల్ అసిస్టెంట్ (ట్రేసర్) | టి.పి. సెక్షన్ | 10-07-1966 | 27-01-1997 | 10-12-2009 | OC | SSC passed | ITI Draughtsman (Civil) | లేవు |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్ లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా ఉండవలెను. 7 జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల (డ్రాఫ్ట్స్ మన్ గ్రేడ్-3)కు గాను 1 పోస్టు SC సామాజిక వర్గ అభ్యర్థి మరియు 1 పోస్టు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నది, ప్రస్తుతము ఇద్దరు SC అభ్యర్థులు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు (డ్రాఫ్ట్స్ మన్ గ్రేడ్-3)గా పనిచేయుచున్నందున SC సామాజిక వర్గములో అడక్వసి సరిపోయినది మరియు ST అభ్యర్థులు ఎవరు ఫీడర్ కేటగిరి నందు లేనందున, సదరు 8వ రోస్టర్ పాయింట్ ను భవిష్యత్తులో భర్తీ చేయుటకు ఖాళీగా ఉంచుతూ తదుపరి జనరల్ కేటగిరి నిర్దేశించబడిన 9వ రోస్టర్ పాయింట్ నందు ఖరారు

చేయబడిన సీనియారిటీ లిస్టు ప్రకారము పదోన్నతి కల్పించుటకు అనుమతి కోరుచున్న ఆఫీస్ వారి సూచనను చదవడమైనది.

(Rc.C5-138816/2018)

19/40- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న పిందెలపి చర్చి పశ్చిమ వైపు ఉన్న రహదారి యు.జి.డి.పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకుగాను రహదారిని పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియు గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు పర్యటించి రహదారి పనిని చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున, పైన తెలిపిన పనికి అంచనాలను తయారుచేయుట జరిగినది. విజయవాడ నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No | Name of Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing CC road to Pindelipia church west side road from Pindelipia church to Jojinagar donaka road junction at 29th division. Rc.E6.133946/2018 | 35,40,000.00 |

పైన తెలిపిన అంచనాను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది .

(Rc.E6-133946/2018)

20/41- విజయవాడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రాజెక్ట్ డివిజన్-1 సెక్షన్ నందు JnNURM-BSUP హౌసింగ్ ప్రాజెక్ట్స్ క్రింద ప్యాకేజ్-3 నందు న్యూ రాజరాజేశ్వరి పేటలో 512 ఇళ్ళు (16 బ్లాకులు) 2011వ సం.లో నిర్మించడము జరిగినది. శ్రీమతి ఆనిపాకల సాయికుమారి, ఇతరులు మరియు అర్బన్ లాండ్ సీలింగ్ డిపార్టుమెంటు వారి మధ్య నడుస్తున్న వివాదము వలన పైన తెలిపిన 512 ఇళ్ళను లబ్ధిదారులకు కేటాయింపబడకుండా గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వారు ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

తదుపరి గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వారు ది.30-11-2018న జారీచేసిన ఉత్తర్వులలో పైన తెలిపిన ఇళ్ళను లబ్దిదారులకు కేటాయించుటకు అనుమతి ఇచ్చియున్నారు. ప్రస్తుతము 512 ఇళ్ళను లబ్దిదారులకు కేటాయించుటకు ఎలక్ట్రికల్ మౌళిక సదుపాయములైన స్విచ్ బోర్డ్స్, పానెల్ బోర్డ్స్, వైర్లు మొదలగునవి నష్టం జరుగుట వలన, వాటిని పునరుద్దరించుట కొరకు రూ.34.30 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎలక్ట్రికల్ మౌళిక సదుపాయములకు పునరుద్దరించుట కొరకు తయారు చేయబడిన అంచనాలు మొత్తము రూ.34.30 లక్షలు మంజూరు చేయు నిమిత్తము, ఆ ఖర్చును 2019-20 సం. జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుట కొరకు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము ముందు ఉంచడమైనది.

(Rc.E12-106981/2019)

21/42- విజయవాడ నగరపాలక సంస్థ 21A వార్డు నందలి అసెస్మెంట్ నెం.180683(OLD), CDMA No.1073087131 శ్రీ శీలం సాంబిరెడ్డి మరియు ఇతరుల పేరున గల ఆస్థికి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.28,089/-ల నుండి రూ.57,076/-లకు ఆస్థి పన్ను పెంచుట జరిగినది. సదరు పెంపుదలపై ఆస్థి యజమాని కోర్టు నందు CMA NO.60/2011 కేసు వేయగా గౌరవ కోర్టు వారు ది.22-04-2013వ తేదిన సదరు కేసును అనుమతిస్తూ ది.17-08-2011వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థచే ఆస్థి పన్ను పెంపుదల చేయుచూ జారీ చేయబడిన నోటీసును కొట్టివేసినారు.

సదరు ఆస్థి యజమాని పాత పన్నును చెల్లించుచూ వడ్డీ మాఫీ చేసినచో ది.01-04-2011 నుండి ది.31-03-2016 వరకు పాత పన్ను అనగా రూ.28,089/-లు తదుపరి ది.01-04-2016 నుండి పెంచిన పన్నును అనగా రూ.57,076/-లు చెల్లించుటకు అంగీకరించినారు.

విజయవాడ నగరపాలక సంస్థ MSC అయిన శ్రీ ఎం.బాలాజీ గారు CMA No.60/2011 పై అప్పీలు వేయుటకు వీలులేనందున సదరు కేసులోని గౌరవ కోర్టు వారు ఉతర్వులు అమలు చేసి తదుపరి ఆస్థి పన్ను పెంపుదల చేయవలసినదిగా అభిప్రాయం తెలిపినందున ఈ క్రింది పట్టికలో సూచించిన విధముగా ఆస్థి పన్ను డిమాండును సరి చేసి వడ్డీ మాఫీ చేయుటకు గాను ప్రతిపాదించడమైనది.

| వరుస సంఖ్య | కాల వ్యవధి | పాత పన్ను రూ. | పెంచిన పన్ను రూ. | గౌరవ కోర్టు నిర్ణయించిన పన్ను రూ. | ఆస్థి యజమానిని సంప్రదించగా అంగీకరించిన పన్ను రూ. | అపరాధ రుసుము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2011-2012-2 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 6,192 |
| 2 | 2012-2013-1 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 30,537 |
| 3 | 2012-2013-2 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 30,537 |
| 4 | 2013-2014-1 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 30,834 |
| 5 | 2013-2014-2 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 30,834 |
| 6 | 2014-2015-1 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 30,834 |
| వరుస సంఖ్య | కాల వ్యవధి | పాత పన్ను రూ. | పెంచిన పన్ను రూ. | CMA లోని కోర్టు ఉతర్వుల ప్రకారము | ఆస్థి యజమానిని సంప్రదించగా అంగీకరించిన పన్ను రూ. | అపరాధ రుసుము రూ. |
| 7 | 2014-2015-2 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 31,023 |
| 8 | 2015-2016-1 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 31,055 |
| 10 | 2015-2016-2 | 28,089 | 57,076 | 28,089 | 28,089 | 24,203 |
| 11 | 2017-2018-1 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 0 |
| 12 | 2017-2018-2 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 24,171 |
| 13 | 2018-2019-1 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 17,265 |
| 14 | 2018-2019-2 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 10,359 |
| 15 | 2019-2020-1 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 3,453 |
| 16 | 2019-2020-2 | 28,089 | 57,076 | 28,089 | 57,076 | 0 |

కనుక పై పేర్కొనిన ప్రకారము CMA No.60/2011 పై గౌరవ IIIవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి ఉత్తర్వులను అమలుచేయుటకు గాను, ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.28,089/-లు మరియు ది.01-04-2016 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.57,076/-లుగా సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుము రూ.3,01,297/- లు మాఫీ చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.A6-134982/2011)

22/43- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు 1వ డివిజన్ లోని హనుమాన్ నగర్ రోడ్డునకు సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా కోరియున్నారు. సదరు పని అంచనా మొత్తం రూ.25.29 లక్షలు అగుచున్నది.

| వరుస నెం. | పని పేరు | అంచనా విలువ |
|---|---|---|
| 1 | 1వ డివిజన్ లోని హనుమాన్ నగర్ రోడ్డునకు సిమెంట్ రోడ్డు వేయుట. | రూ. 25.29 లక్షలు |

కావున, పై తెలిపిన పని చేయుటకు రూ.25.29 లక్షలు బి.పి.యస్. నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు పరిపాలన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన సూచన చదవడమైనది.

(Rc.No. E11-111414/2018)

23/44- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన K.J.గుప్తా కళ్యాణ మండపము భవనమును శ్రీ సిహెచ్.వి.సాంబశివరావునకు ది.01-07-2016 నుండి 30-06-2019 వరకు గల 3 సంవత్సరముల కాలమునకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.5/66, ది.25-05-2016 ప్రకారము లీజుకివ్వడమైనది. శ్రీ సిహెచ్.వి.సాంబశివరావు లీజుకాలము ది.30-06-2019తో పూర్తైనది.

లీజుదారుడైన శ్రీ సిహెచ్.వి.సాంబశివరావు K.J. గుప్తా కళ్యాణమండపమును ది.24-01-2004 నుండి ఇప్పటివరకు లీజుకు తీసుకొనియున్నారు. ఇప్పటికి 14 సంవత్సరముల లీజుకాలము పూర్తైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన K.J.గుప్తా కళ్యాణ మండపము భవనమునకు లీజుదారుడైన శ్రీ సిహెచ్.వి.సాంబశివరావు, ది.01-07-2018 నుండి ది.30-06-2019 వరకు గల కాలమునకు చెల్లించవలసిన లీజు అద్దె రూ.15,67,883/-లు చెల్లించినారు. మరియు G.S.T చార్జీలు రూ.2,82,220/-లను కూడా చెల్లించినారు. లీజుదారుడు అపరాధ రుసుము రూ.85,008/-లు ఇంకనూ చెల్లించవలసియున్నది. ఆ మొత్తము చెల్లించవలసినదిగా లీజుదారుడికి నోటీసును పంపడమైనది.

లీజుదారుడు శ్రీ సిహెచ్.వి.సాంబశివరావు ప్రస్తుత లీజు అద్దె రూ.15,67,883/-లుపై 33 1/3% లీజు అద్దెను పెంచి అనగా రూ.20,90,458/-లు మరియు లీజు అద్దెపై GST 18% అనగా రూ.3,76,282/-లు కలిపి మొత్తము రూ.24,66,740/-లు చెల్లించు పద్ధతిపై మరియొక 3 సంవత్సరములు లీజు పొడిగించవలసినదిగా కోరుతూ తన అర్జీని ది.28-06-2019వ తేదీన ఆఫీసు వారికి సమర్పించియున్నారు.

లీజుదారుడు తన యొక్క గడచిన లీజుకాలము 3 సంవత్సరములు అనగా 01-07-2016 నుండి 30-06-2019 వరకు గల కాలములో K.J.గుప్తా కళ్యాణమండపమును ప్రభుత్వ కార్యక్రమముల కొరకు అనగా పుష్కరముల కొరకు మరియు ఆగష్టు 15వ తేది మరియు జనవరి 26వ తేదీలలో జరిగిన స్వతంత్ర దినోత్సవము, గణతంత్ర దినోత్సవముల కొరకు ఒక్కొక్క కార్యక్రమమునకు 15 రోజుల చొప్పున పోలీసు డిపార్టుమెంటు వారికి మరియు కుప్పం నియోజకవర్గము నుండి విజయవాడ నగరమునకు విచ్చేసిన సందర్శకులకు బస ఏర్పాటు చేయుటకు, మరియు అంగవైకల్యము వున్న వారికి ట్రైసైకిల్స్ పంపిణీ కొరకు మరియు స్కూలు పిల్లలకు సైకిల్స్ పంపిణీ కొరకు మరియు గౌరవ ముఖ్యమంత్రి కార్యక్రమములకు ఈ ప్రకారము 90 రోజుల వరకు తన K.J.గుప్తా కళ్యాణమండపమును ప్రభుత్వము వారి కార్యక్రమముల కొరకు ఉచితముగా ఏర్పాటు చేయడమైనది. మరియు విధ్యుత్తు ఛార్జీలను కూడా తానే భరించుట జరిగినదని, ఇందు నిమిత్తము తాను రూ.94,320/-ల వరకు కరెంటు బిల్లులను తానే చెల్లించినానని, అందువలన తనకు విధించిన అపరాధ రుసుము రూ.85,008/-లను తొలగించవలసినదిగాను మరియు 90 రోజుల పాటు కళ్యాణమండపమును ప్రభుత్వ కార్యక్రమముల కొరకు వినియోగించినందుకు గాను తనకు అపరాధ రుసుము తొలగించి లీజు పొడగించవలసినదిగా లీజుదారుడు తన అర్జీ ద్వారా ది.28-06-2019వ తేదీన కోరినారు.

లీజు నిబంధనలను అనుసరించి K.J.గుప్తా కళ్యాణమండపమును సంవత్సరమునకు 7 పూర్తి దినములు లేదా 15 అర్ధ దినములను లీజుదారుడు నగరపాలక సంస్థ వారు అడిగినప్పుడు ఉచితముగా ఇవ్వవలెను.

ఆ ప్రకారము ఆఫీసు వారు ప్రభుత్వ కార్యక్రమములకు వినియోగించిన 90 రోజులలో మూడు సంవత్సరములకు గాను 21 రోజులు నగరపాలక సంస్థకు ఉచితముగా ఇవ్వవలసియున్నది. ఆ ప్రకారము ఇంకనూ ఈ క్రింది తెలియచేసిన ప్రకారము :

A) మిగిలిన 69 రోజులు వినియోగించుకున్నందుకు లీజుదారునికి K.J.గుప్తా కళ్యాణమండపమును ది.30-06-2019 నుండి 69 రోజులు లీజు పొడిగింపు విషయమై నిర్ణయము కొరకు

B) లీజుదారుడు శ్రీ సిహెచ్.వి.సాంబశివరావు ప్రస్తుత లీజు అద్దె రూ.15,67,883/-లుపై 33 1/3% లీజు అద్దెను పెంచి అనగా రూ.20,90,458/-లు మరియు లీజు అద్దెపై GST 18% అనగా రూ.3,76,282/-లు కలిపి మొత్తము రూ.24,66,740/-లు చెల్లించు పద్ధతిపై మరియొక 3 సంవత్సరములు లీజు పొడిగింపు విషయము నిర్ణయము కొరకు

C) K.J.గుప్తా కళ్యాణమండపమునకు లీజుదారుడు శ్రీ సిహెచ్.వి. సాంబశివరావు ప్రభుత్వ కార్యక్రమములకు వినియోగించినందుకు గాను కరెంటు బిల్లు రూ.94,320/-లు చెల్లించినందున అతడు ఆఫీసు వారికి లీజు అద్దెలు ఆలస్యముగా చెల్లించినందుకు విధించి పెనాల్టీ రూ.85,008/-లను మినహాయింపు విషయమై నిర్ణయము కొరకు,

పైన తెలిపిన A,B,Cల విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-1793/2003)

24/45- BSRK MCH School నందు SSC విద్యార్థులకు ఉత్తమ ఉతీర్ణత కొరకు రెసిడెన్షియల్ గరల్స్ క్యాంపును నిర్వహించడమైనది. అందులో 75 మంది విద్యార్థినిలు పాల్గొనినారు.

ది.11-02-2019 నుండి ది.30-03-2019 వరకు క్యాంపు నిర్వహించడమైనది. క్యాంపు పూర్తి అగునాటికి మొత్తము: 8,71,600/- రూపాయలు అయినవి. కావున రూ.8,71,600/-లు శ్రీ యం.నాగలింగేశ్వర రావు, Dy. E.O I/c గారికి చెల్లించవలసి ఉన్నది.

2019, 2020 బడ్జెట్ నందు నిధులు లేనందున RBF గా బడ్జెట్ శాంక్షన్ చేయుటకు అనుమతి కోరుచూ వ్రాసిన తీర్మానము స్థాయీ సంఘం వారి ముందు అనుమతికి సమర్పించడమైనది.

(Rc.K2-104745/2012)

25/46- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి.పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ తూర్పు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు. మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేసి నిర్మించ వలసినదిగా కోరియున్నారు.

కావున, పై తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing CC road to Ome Namasivaiah Street from Currency Nagar Main Road to Border Road in 2nd Division, Vijayawada Municipal Corporation. (Rc.EE3-131707/2019) | 25.94 |
| 2 | Providing CC road to Koneru Ramakrishnaiah Street from Currency Nagar Main Road to Border Road in 2nd Division, Vijayawada Municipal Corporation. (Rc.EE3-131709/2019) | 21.94 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది. (Rc.EE3-131707/2019)

26/47- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ల ఇన్స్పెక్షన్ లలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యుల వారు 11వ డివిజన్ నందు సిమెంట్ రోడ్, 10వ డివిజన్ లోని అయ్యప్ప నగర్ నందు సిమెంట్ రోడ్ మరియు 9 వ డివిజన్ నందు కమ్యూనిటీ హాల్ మిగిలిపోయిన పనిని చేపట్టవలసినదిగా కోరియున్నారు. సదరు పనులను Executive Authority వారి ఆదేశాల మేరకు సైట్ ఇన్స్పెక్షన్ చేసి అంచనాలు రూ.103.36 లక్షలకు తయారు చేసి ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

కావున, పై తెలిపిన పనులను చేపట్టుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌళిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి హెడ్ అఫ్ ఎకౌంటు: **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున ముందుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est Amount in |
|---|---|---|
| 1 | Providing CC road to Damaged New RTC colony Main road in 11th division. (Rc.EE3-131783/2019). | 32.12 |
| 2 | Providing CC road to Nehru Road from Ayyappa Nagar Main road to Venkata Ganesh Nagar in 10th division. (Rc.EE3-131784/2019). | 37.84 |
| 3 | Construction of Community Hall (Balance work) to Yalamanchili Kutumbaiah and Ramanujamma Park at Vivekananda colony in 9th divison. (Rc.EE3-131785/2019). | 33.40 |
| | **Total** | **103.36** |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3-131783/2019)

27/48- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-08-2019 నుండి ది.31-08-2019వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి: | టు: |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ, | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టరు, |
| విజయవాడ. | కృష్ణా వారికి. |

తేది: 16-09-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

డి.11-09-2019 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు అందరు సూపరింటెండెంటులకు.

,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**డి.11-09-2019 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/22 | ఆమోదించడమైనది. |
| 2/23 | ఆమోదించడమైనది. |
| 3/24 | ఆమోదించడమైనది. |
| 4/25 | ఆమోదించడమైనది. |
| 5/26 | ఆమోదించడమైనది. |
| 6/27 | ఆమోదించడమైనది. |
| 7/28 | ఆమోదించడమైనది. |
| 8/29 | ఆమోదించడమైనది. |
| 9/30 | ఆమోదించడమైనది. |
| 10/31 | ఆమోదించడమైనది. |
| 11/32 | ఈ అంశమును కొత్తగా ఏర్పడే కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 12/33 | ఆమోదించడమైనది. |
| 13/34 | ఆమోదించడమైనది. |
| 14/35 | ఆమోదించడమైనది. |
| 15/36 | ఆమోదించడమైనది. |
| 16/37 | చెల్లించిన లీజు మొత్తములో 50% తిరిగి చెల్లించుటకు ఆమోదించడమైనది. |
| 17/38 | చెల్లించిన లీజు మొత్తములో 50% తిరిగి చెల్లించుటకు ఆమోదించడమైనది. |
| 18/39 | ఎప్పటికప్పుడు ప్రభుత్వము వారు జారీ చేసిన సర్వీస్ రూల్స్ / సర్క్యులర్స్ ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగా ఆమోదించడమైనది. |
| 19/40 | ఆమోదించడమైనది. |
| 20/41 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 21/42 | డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారికి పంపుటకు తీర్మానించడమైనది. |
| 22/43 | ఆమోదించడమైనది. |
| 23/44 | అంశము (ఎ) మరియు (సి) లను ఆమోదిస్తూ,<br>అంశము (బి)ను  తిరస్కరించడమైనది. |
| 24/45 | ఆమోదించడమైనది. |
| 25/46 | ఆమోదించడమైనది. |
| 26/47 | ఆమోదించడమైనది. |
| 27/48 | రికార్డు చేయడమైనది. |

సం./- జి.చంద్రయ్య,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎంజెండా లోని 27/48వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2019 నుండి 31-8-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1-8-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-8-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ | 17,58,77,402 | 20,31,67,962 | 37,90,45,364 | 19,80,10,337 | 18,10,35,027 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 6,87,67,716 | 66,87,384 | 7,54,55,100 | 1,32,00,409 | 6,22,54,691 |
| 2 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) | 183,84,07,440 | | 183,84,07,440 | | 183,84,07,440 |
| 3 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 14,044 | | 14,044 | | 14,044 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 2,09,843 | | 2,09,843 | | 2,09,843 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 16,38,04,819 | | 16,38,04,819 | 5,73,57,335 | 10,64,47,484 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants) | 2,50,925 | | 2,50,925 | | 2,50,925 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 3,23,48,000 | | 3,23,48,000 | | 3,23,48,000 |
| 6 | రే (RAY) | 1,12,13,000 | | 1,12,13,000 | | 1,12,13,000 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 64,72,000 | | 64,72,000 | | 64,72,000 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,52,556 | | 16,52,556 | | 16,52,556 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 24,30,433 | | 24,30,433 | | 24,30,433 |
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 83,62,576 | 53,000 | 84,15,576 | | 84,15,576 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 28,01,000 | | 28,01,000 | | 28,01,000 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 6,01,966 | | 6,01,966 | | 6,01,966 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2019 నుండి 31-8-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1-8-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-8-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 2,61,000 | | 2,61,000 | | 2,61,000 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 1,97,88,000 | | 1,97,88,000 | | 1,97,88,000 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 16,000 | | 16,000 | | 16,000 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 29,34,221 | | 29,34,221 | | 29,34,221 |
| 19 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 1,70,09,446 | | 1,70,09,446 | 1,55,841 | 1,68,53,605 |
| 20 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 63,000 | | 63,000 | | 63,000 |
| 21 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,78,44,927 | | 2,78,44,927 | 26,56,096 | 2,51,88,831 |
| 22 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 23 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 32,37,522 | | 32,37,522 | 8,00,000 | 24,37,522 |
| 24 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 10,13,019 | | 10,13,019 | | 10,13,019 |
| 25 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 26 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 1,43,67,020 | | 1,43,67,020 | | 1,43,67,020 |
| 27 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |
| 28 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 2,855 | | 2,855 | | 2,855 |

| 1-8-2019 నుండి 31-8-2019 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **వ.సెం.** | **జమలు** | **మొత్తం (రూ )** |
| 1 | పన్నులు | 15,55,50,070 |
| 2 | ఇతర పన్నులు | 3,10,86,845 |
| 3 | వృత్తి పన్ను | 1,65,31,047 |
| | **మొత్తం** | **20,31,67,962** |
| | **<u>ఖర్చులు</u>** | |

| | | |
|---|---|---|
| 1 | జీత భత్యములు | 33,26,957 |
| 2 | డ్వాక్వా మరియు సి.యం.ఇ.పై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,96,92,452 |
| 3 | కాంట్రాక్టు వేతనములు | 8,27,024 |
| 4 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 1,10,39,581 |
| 5 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 1,60,26,758 |
| 6 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 35,05,925 |
| 7 | సీనరేజ్ ఛార్జీలు | 12,00,000 |
| 8 | డోజర్ అద్దె ఛార్జీలు | 4,75,807 |
| 9 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,48,10,519 |
| 10 | ఇ.ఎస్.ఐ | 91,25,929 |
| 11 | జి ఎస్ టి చెల్లింపులు | 18,90,195 |
| 12 | వ్యాట్ చెల్లింపులు | 75,102 |
| 13 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,660 |
| 14 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 6,74,480 |
| 15 | వాయిస్  సెక్షన్ "సీ" బిల్లులు | 2,29,419 |
| 16 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 7,56,513 |
| 17 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,37,600 |
| 18 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 10,000 |
| 19 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 17,42,071 |
| 20 | విద్యా శాఖ "సీ" బిల్లులు | 6,69,960 |
| 21 | సెక్రటరి సెల్  "సీ" బిల్లులు | 1,99,603 |
| 22 | యు. సి. డి.  సెక్షన్ "సీ" బిల్లులు | 10,44,516 |
| 23 | రెవెన్యూ  సెక్షన్ "సీ" బిల్లులు | 88,000 |
| 24 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 89,388 |
| 25 | వాహనముల అద్దె చెల్లింపులు | 1,85,832 |
| 26 | వాహనముల మరమత్తులు | 3,55,465 |
| 27 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 10,27,437 |
| 28 | టెలిఫోన్ బిల్లులు / ఇంటర్నెట్ ఛార్జీలు | 5,45,004 |
| 29 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 95,19,432 |
| 30 | లూబ్రికెంట్ ఆయిల్ కొనుగోలు | 9,59,465 |
| 31 | లిక్విడ్  క్లోరిన్ గ్యాస్ కొనుగోలు | 5,13,700 |
| 32 | పెట్రోల్ కొనుగోలు | 5,21,827 |

| 1-8-2019 నుండి 31-8-2019 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **వ.సెం.** | **జమలు** | **మొత్తం (రూ )** |
| 33 | లీగల్ ఛార్జీలు | 1,98,000 |
| 34 | కరెన్సీ రోడ్డు వెడల్పులో కట్టడ నిర్మాణములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లింపు | 31,58,801 |
| 35 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి III ఫేజ్ సప్లయ్ నిమిత్తం చెల్లింపులు | 1,11,392 |
| 36 | వాహనముల ఇన్సురెన్స్ | 27,44,718 |
| 37 | ఎ.పి. అగ్రోస్ వారికి టైర్లు & ట్యూబుల నిమిత్తం అడ్వాన్సుగా చెల్లింపు | 9,65,515 |
| 38 | ఎలిమెంటరీ / హై స్కూల్స్ నందు పార్ట్ టైం మరియు ఫుల్ టైం పని చేసిన డ్వాక్వా వర్కర్ల వేతనములు | 10,75,847 |
| 39 | అడ్వాన్స్డ్ ఫౌండేషను కోర్స్ (AFC) లో అడ్మినిస్ట్రేటర్ & సబ్జెక్ట్ టీచర్లకు గౌరవ వేతనము | 2,80,000 |
| 40 | ట్రాన్స్ఫర్ డ్యూటీ తిరిగి చెల్లించుట | 9,626 |
| 41 | హడ్కో లోన్ వాయిదా చెల్లింపులు | 4,38,49,517 |
| 42 | వరద భాధితుల కొరకు ఏర్పరచిన పునరావాస కేంద్రం లకు ఆహారం సప్లయ్ నిమిత్తం అడ్వాన్సు గా చెల్లింపు | 3,00,000 |
| 43 | ఆర్బిట్రేషన్ హాల్ కొరకు చెల్లింపులు | 9,000 |
| 44 | దిన పత్రికల కొనుగోలు | 7,110 |
| 45 | సి.ఆర్.డి.ఏ. అకౌంట్ కు బదిలీ | 20,00,000 |
| 46 | టెండర్ నోటిఫికేషన్/ పబ్లికేషన్ ఛార్జీలు | 1,19,22,190 |
| | **మొత్తం** | **19,80,10,337** |

సం/- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.